నన్నూరు వద్ద ఫుట్ వే బ్రిడ్జి నిర్మాణ పనులను అడ్డుకుంటున్న ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు

మేయర్ తీరుపై కార్పొరేటర్ల అసహనం

- డిప్యూటీ కమిషనర్ రమాదేవికి అవమానం
- నగరపాలక సమావేశంలో వాగ్వాదం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరపాలక సంస్థ పరిధిలో తమ వార్డులలో అరకొర అభివృద్ధి జరుగుతుందని దీంతో ప్రజల వద్ద దోషులుగా నిలబడాల్సి వస్తుందని కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా అజెండా కాదు సమస్యలు పై చర్చించాలని కార్పొరేటర్లు, అజెండానే చదవాలని మేయర్ చెప్పడంతో వాగ్వివాదం జరిగింది. మేయర్ మొండి వైఖరి పై అధికార పార్టీ కార్పొరేటర్లు ప్రతిపక్ష పాత్ర పోషించారు. శనివారం సుంకేసుల రోడ్డులోని నూతన కౌన్సిల్ హాల్‌లో మేయర్ బివై రామయ్య అధ్యక్షతన కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, డాక్టర్ జె సుధాకర్ హాజరయ్యారు. సమస్యలపై ఎప్పుడు అడిగినా మేయర్ దాటవేస్తున్నారని కార్పొరేటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాలని నిలదీస్తే మేయర్ పోలీసులకు ఆదేశించడం సమంజసం కాదన్నారు. మేయర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు వార్డులోనే 10 కోట్లు అభివృద్ధి పనులు జరిగాయని మిగతావాళ్లలో జరగడంలేదని కాంట్రాక్టర్లు ఎందుకు ముందుకు రావడం లేదని 12వ వార్డు కార్పొరేటర్ ఏ క్రాంతి కుమార్ మేయర్ ను ప్రశ్నించారు.

ఓవరాక్షన్ లాగేయండి కార్పొరేటర్ పై మేయర్ ఆగ్రహం

మీ వార్డులో రూ.10 కోట్ల అభివృద్ధి జరిగితే నా వార్డులో కేవలం రూ.23 లక్షల పనులు మాత్రమే జరిగాయని చెప్పారు. వెంటనే కార్పొరేటర్ ను బయటికి లాగేయండి అంటూ పోలీసులను పిలిచే చెప్పారు. మిగతా కార్పొరేటర్లు కలుగజేసుకొని ప్రశ్నిస్తే సమావేశం నుండి లాగేస్తారా అంటూ అసహనం వ్యక్తం చేశారు. మేమంతా ప్రజలు గెలిస్తే వచ్చామని మేయర్ మాత్రమే మేము గెలిపిస్తే వచ్చావన్న సంగతి గుర్తు పెట్టుకోవాలని కార్పొరేటర్లు హితవు పలికారు. మేయర్ కున్న గౌరవాన్ని నిలబెట్టుకోవాలన్నారు. సమస్యలు లేకుండా అధికారులు వివరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్పొరేటర్ క్రాంతికుమార్‌ను బయటకు తీసుకెళ్లేందుకు వచ్చిన పోలీసులు

వైసిపి ఇన్‌ఛార్జుల పెత్తనం ఎక్కువైంది

14 వ వార్డు ఇండిపెండెంట్ కార్పొరేటర్, టిడిపి కార్పొరేటర్లున్న వార్డులలో వైసిపి ఇన్చార్జిల పెత్తనం ఎక్కువైంది. మా వార్డులలో ప్రజాప్రతినిధులు అధికారులు వస్తున్నారని, మాకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. సమావేశం లో మాట్లాడే అర్హత లేదని మేయర్ చెప్పడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. వార్డులలోని సమస్యలు చెప్పడానికి సమావేశమని, అలాంటప్పుడు మేయర్ వ్యవహారం ఏమీ బాగాలేదన్నారు. 'మీకెందుకు సమాధానం ఇవ్వాలి. మీ టిడిపి ప్రభుత్వ హయాంలోనే చంద్రబాబు ఇన్చార్జిలకు నాంది పలికారు అందుకే కౌన్సిల్లో మాట్లాడే అర్హత లేదని మేయర్ అన్నారు. సర్వసభ్య సమావేశం 90 రోజులకు కాకుండా 45 రోజులకు ఓసారి పెట్టాలన్నారు. అప్పుడు అందరి సమస్యలు తీరుతాయన్నారు. ఆయా వార్డులలో సమస్యలను కార్పొరేటర్లు తెలిపారు.

మహిళా అధికారి అవమానం కి అవమానం

డిప్యూటీ కమిషనర్ ఎస్‌వి.రమాదేవి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఆమె వల్ల నగరం సుందరీకరణ జరగడం అసాధ్యమని తక్షణమే ఆమెను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని 39 మంది కార్పొరేటర్లు సంతకాలు చేసి మేయర్ కు అందజేసి కౌన్సిల్ సమావేశంలో చదివారు. ఆమె ఆవేదనకు గురై అడిషనల్ కమిషనర్ తనను లక్ష్యంగా చేసుకొని కొంతమంది కార్పొరేటర్లను ఉసిగొలిపి కావాలని ఇదంతా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆమె ఎక్కడి నుండి బయటికి వెళ్లిపోయారు.

టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు మార్చుకోవాలి

టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు సరిగా లేదని నగరపాలక సంస్థ పరిధిలోని పార్కులు రోడ్లు అన్నీ కబ్జా అవుతున్నా ఏమాత్రం పట్టించుకోవడంలేదని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. నగరంలో ఎక్కడ ఆక్రమణలు జరిగిన మేము కూడా మీకు సహకరిస్తాం. ఎవరిని ఉపేక్షించారాదని చర్యలు తీసుకోవాలని కోరారు. కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని వాగులు వంకలు అన్ని వెంచర్లు వేస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారికి టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు సుధాకర్, కాటసాని, మేయర్ రామయ్య

ఫుట్‌వే బ్రిడ్జి నిర్మాణాన్ని నిలిపేయాలి

- ప్లై ఓవర్ బ్రిడ్జి లేదా అండర్ బ్రిడ్జిని నిర్మించాలి
- ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ
- నినాదాలు చేస్తూ పనులను అడ్డుకున్న నన్నూరు గ్రామస్తులు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామ హైవే ఫుట్‌వే బ్రిడ్జి నిర్మాణ పనులను నిలిపేయాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల నాయకులు, గ్రామస్తులు జాతీయ రహదారిని ముట్టడించి పనులను నిలిపివేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ, వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న, గ్రామస్తులు విజయ్, శంషుద్దీన్, ఖాజా హుస్సేన్, రైతు సంఘం మండల నాయకులు మధుసూదన్ మాట్లాడారు. జాతీయ రహదారిపై ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని గత అనేక సంవత్సరాలుగా కోరుతున్నా ఇంతవరకు ఎలాంటి చర్యలూ చేపట్టలేదని తెలిపారు. ఈ గ్రామాన్ని ఆనుకొని లొద్దిపల్లె, మీదివేముల, బైరాపురం, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు, కలుగొట్ల, బుక్కాపురం గ్రామాల ప్రజలు నిరంతరం మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి పనుల నిమిత్తం వెళ్తుంటారని చెప్పారు. వీరందరూ గ్రామాలకు తిరిగి వచ్చేదాకా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రోడ్డు దాటాల్సి వస్తోందని తెలిపారు. ఏ వాహనం ఎటు నుంచి వచ్చి ఢీకొడుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైస్కూలు రహదారి అవతల వైపు ఉండడంతో నన్నూరు గ్రామ విద్యార్థులు వందలాది మంది రోడ్డు దాటుతూ వస్తూ ఉండాలని తెలిపారు. బడి అయిపోయి విద్యార్థులు ఇంటికి వచ్చేదాకా తల్లిదండ్రులు ఆందోళనతో ఉండే పరిస్థితి ఉంటుందని చెప్పారు. ఇప్పటివరకు ఎలాంటి స్పందనా లేదన్నారు. నాలుగు రోజుల నుంచి ఫుట్‌వే బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతున్నాయని తెలిపారు. ఈ బ్రిడ్జి వల్ల ప్రజలకు, విద్యార్థులకు, కార్మికులకు ఎలాంటి ప్రయోజనమూ లేదని చెప్పారు. పిల్లలు 8, 10 కిలోల బ్యాగులు వేసుకొని ఎక్కే పరిస్థితి లేదన్నారు. వృద్ధులు మోకాళ్ల నొప్పులతో ఎక్కే పరిస్థితి లేదని తెలిపారు. రూ.1.30 కోట్లు ఖర్చు చేసి ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టినా ఉపయోగం లేదన్నారు. గతంలో అనేకసార్లు చెప్పినా మళ్లీ అవే పనులను ప్రారంభించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఫుట్‌వే బ్రిడ్జిలు కర్నూలులో ప్రభుత్వాస్పత్రి, కొత్తబస్టాండ్ వద్ద నిర్మాణం చేపట్టారని, ఆ బ్రిడ్జిల వల్ల ఎలాంటి ఉపయోగమూ లేకుండా నిరుపయోగంగా ఉండి మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయని తెలిపారు. ఇక్కడ నిర్మించినా అదే దుస్థితి నెలకొంటుందని గ్రామస్తులు వాపోతున్నారని అన్నారు. తక్షణమే ఫుట్‌వే బ్రిడ్జి నిర్మాణ పనులను నిలిపేసి హైవేపై ప్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఓర్వకల్లు ఎస్ఐ మల్లికార్జున సిబ్బంది, తహశీల్దార్ శివప్రసాద్ రెడ్డిని పిలిపించారు. ఆయన ఈ సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నన్నూరు గ్రామ ప్రజలు మాసుం బాష, మల్లేష్, బషీర్, రాజేష్, ఆంజనేయులు, దస్తగిరి, సిద్ధయ్య, బుజ్జన్న, మధు, రోశన్న పాల్గొన్నారు.

సైకిల్ తొక్కడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం

- డిఎంహెచ్‌ఒ డాక్టర్ రామగిడ్డయ్య - ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

సైకిల్ తొక్కడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు మనిషికి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రామగిడ్డయ్య తెలిపారు. శనివారం ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా కర్నూలు నగరంలోని డాక్టర్స్ కాలనీ ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రామగిడ్డయ్య జెండా ఊపి ప్రారంభించినారు. అనంతరం ఆయన మాట్లాడారు. సైకిల్ తొక్కడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. అధిక రక్తపోటు, గుండెజబ్బులు వంటి సమస్యలు తగ్గిపోతాయని చెప్పారు. సైకిల్ తొక్కడం వల్ల ఊపిరితిత్తులు చాలా బలంగా ఉంటాయని, సాధారణం కంటే ఎక్కువ శ్వాస తీసుకుంటామని తెలిపారు. రోజూ సైకిల్ తొక్కడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులైన రక్తపోటు, షుగర్ వ్యాధులు నియంత్రణలో ఉంటాయని చెప్పారు. వీలైనంతవరకు రోజూ 30 నిమిషాల పాటు సైకిల్ తొక్కడం వల్ల అనారోగ్యం పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని తెలిపారు. కొవ్వు వేగంగా కరుగుతుందని, శరీర బరువును కూడా వేగంగా తగ్గించుకోవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ సైకిల్‌పై వెళ్లేందుకు ప్రయత్నించాలని కోరారు. చిన్న వయస్సు నుంచే పిల్లలకు సైకిల్ అలవాటు చేసి వారిని ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిపిఎంయు డాక్టర్ ఉమా, డాక్టర్స్ కాలనీ ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్ మాధవి, వడ్డెగేరి ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు హాకీం రషీద్, డిపిఒ విజయరాజు, డెమో శ్రీనివాసులు, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, ప్రాజెక్టనిస్ట్ ఖలీల్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్‌ఒ డాక్టర్ రామగిడ్డయ్య

జిల్లాకు వరాలు కరువు..!

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఈ వారంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పత్తికొండలో పర్యటించారు. రైతు భరోసా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన ప్రసంగంలో పత్తికొండ మినహా జిల్లాకు వరాలు ప్రకటించలేదు. ప్రకటించిన వాటిలోనూ ఇప్పటికే ఇచ్చిన హామీలు ఎప్పుడు శంకుస్థాపన చేస్తామనేది చెప్పారంతే. జులై, ఆగస్టు నెలలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీకి, నేషనల్ లా యూనివర్సిటీకి శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. పత్తికొండలో బీసీ బాలికల వసతి గృహం ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేశారు. ఇవి మినహా జిల్లాలోని ప్రాజెక్టుల గురించి కానీ, జిల్లా అభివృద్ధి గురించి కానీ ఎక్కడా మాట్లాడలేదు. జిల్లాలో విద్య, వైద్య తదితర రంగాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకోబోతున్న చర్యల ప్రస్తావన లేకుండానే ప్రసంగాన్ని ముగించారు.

నిర్బంధం..

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పత్తికొండ పర్యటన సందర్భంగా సిపిఎం నాయకులపై నిర్బంధం ప్రదర్శించారు. పలువురిని హౌస్ అరెస్ట్ చేశారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, నగర కార్యదర్శి వర్గసభ్యులు అబ్దుల్ దేశాయ్, ఆవాజ్ నగర కార్యదర్శి ఎస్ఎమ్‌డి.షరీఫ్‌ను వన్ టౌన్ పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన ముగించుకొన్న తర్వాత మధ్యాహ్నం పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

నిరసన తెలిపిన జర్నలిస్టులు..

జర్నలిస్టు డిమాండ్స్ డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులను నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఎఐపిఇయు రాష్ట్ర మహాసభ...

అఖిల భారత పోస్టల్ ఉద్యోగుల సంఘం (ఎఐపిఇయు) పోస్టుమ్యాన్, ఎంటిఎస్ 3వ ద్వైవార్షిక రాష్ట్ర మహాసభ కర్నూలు నగరంలో నిర్వహించారు. బిఎఎస్ కల్యాణ మండపంలోని ఎన్ఎస్.మూర్తి సభా ప్రాంగణంలో మహాసభ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. తొలుత జాతీయ జెండాను సిహెచ్.నరసింగ రావు, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ (ఎన్ఎఫ్‌పిఇ) జెండాను ఎఐపిఇయు సర్కిల్ కార్యదర్శి సిహెచ్.విద్యాసాగర్ ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు నివాళు లర్పించారు. రెండో రోజు రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఫుట్ వే బ్రిడ్జి నిర్మాణ పనులను నిలిపేయండి..

ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఫుట్ వే బ్రిడ్జి నిర్మాణ పనులను నిలిపేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జాతీయ రహదారిపై ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని గత అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేసినా ఎటువంటి చర్యలూ చేపట్టలేదని పేర్కొన్నారు. ఈ రహదారిపై అనేకమంది గ్రామస్తులు, ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ గ్రామాన్ని ఆనుకొని లొద్దిపల్లె, మీదివేముల, బైరాపురం, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు, కలుగొట్ల, బుక్కాపురం గ్రామాల ప్రజలు నిరంతరం మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి తమ పనుల నిమిత్తం వేలాదిమంది వెళ్తుంటారన్నారు. వారందరూ తమ గ్రామాలకు తిరిగి వచ్చేదాకా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రోడ్డు దాటాల్సి ఉందని అన్నారు. ఏ వాహనం వచ్చి ఢీకొడుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి -సి బెళగల్

వడ దెబ్బ సోకి అశ్వస్థతకు గురై ఉపాధి కూలీ మాదక్క (57) మృతి చెందిన సంఘటన సి బెళగల్ లోని దళితవాడలో శనివారం చోటుచేసుకొంది. పని ప్రదేశంలో సుమారు 11 గంటలకు స్పృహతప్పి పడిపోయింది. తోటి కూలీలు గమనించి 108 ద్వారా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ తీవ్ర అశ్వస్థతకు గురై కోలుకోలేక మృతిచెందింది. ఉపాధి అధికారులు, ఎంపిడిఒ రాముడు, ఎపిఒ లక్ష్మన్న లు విచారం వ్యక్తం చేసి ఉన్నత అధికారులకు నివేదికలు పంపుతున్నట్లు వారు పేర్కొన్నారు.

367 మందికి అక్రిడిటేషన్ కార్డులు మంజూరు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో అర్హత కలిగిన మీడియా ప్రతినిధులకు 2023, 2024 సంవత్సరాలకు 367 మందికి అక్రిడేషన్లు మంజూరు చేసినట్లు అక్రిడేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ జి.సృజన ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నిర్వహించిన అక్రిడేషన్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కొత్త అక్రిడేషన్ కార్డులకు ఆమోద ముద్ర వేశారు. ఈ మేరకు జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు, వెటరన్ జర్నలిస్టులలో అన్ని నిబంధనలు పూర్తిచేసిన 367 మందికి అక్రిడిటేషన్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అక్రిడేషన్ మంజూరు కాని వారు జీవోలోని నిబంధనల మేరకు సంబంధిత డాక్యుమెంట్స్ అన్ని ఆన్‌లైన్ ద్వారా సమర్పించిన పిదప తదుపరి కమిటీ సమావేశంలో పరిశీలించి అక్రిడిటేషన్లు మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అక్రిడిటేషన్లు మంజూరైన పాత్రికేయులకు వెంటనే కార్డులు ముద్రించి అందచేయాల్సిందిగా కలెక్టర్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిని ఆదేశించారు.

'నాడునేడు పనులను వేగవంతం చేయండి'

ప్రజాశక్తి -సి బెళగల్

నాడు - నేడు పనులను వేగవంతం చేయాలని ఎంపిడిఒ రాముడు సంబందించిన సిబ్బందిని ఆదేశించారు. శనివారం నాడు నేడు ఇంజినీర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్లు దొడ్లు, విద్యుదీకరణ, పెయింటింగ్, సిమెంట్ పనులు వెంటనే పూర్తి చేయాలని, బడులు తెరిచే వేలైందన్నారు. పెండింగ్‌లో ఉన్న చిన్న పాటి పనులను పూర్తి చేసి నాడు నేడు లక్ష్యాలను సాధించాలన్నారు.

4న కేతు సంతాపసభ

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

ప్రముఖకథకులు, విమర్శకులు, నవలాకారుడు ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి స్మరిస్తూ ఈనెల 4న అనగా ఆదివారం ఉదయం 10.00లకు సంతాపసభ నిర్వహిస్తున్నామని ప్రగతిశీల సాహిత్యసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కెంగార మోహన్ తెలిపారు. వక్తలుగా అరసం నేతలు పాణి, డాక్టర్ హరికిషన్, బండారి రాజా రమేష్, జి.వెంకటకృష్ణ, రాయలసీమ ప్రచురణల సంపాదకులు ఇనాయతుల్లా పాల్గొంటారన్నారు.లలితకళాసమితిలో జరిగే ఈ సంతాప సభకు కవులు, రచయితలు, పరిశోధక విద్యార్థులు, లెక్చరర్లు, అధ్యాపకులు సాహిత్యాభిమానులు పాల్గొనాలని కోరారు.

జియో మైసూర్ సర్వీసెస్ కంపెనీ నిర్వాకం

- చెన్నకేశవ స్వామి భూమికి లీజు ఎగనామం -రూ.40 లక్షలు లీజు ఏమైనట్లు..?
- ఎండోమెంట్ అధికారులకు ఫిర్యాదు చేసిన రైతులు

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామంలో బంగారు నిక్షేపాల వెలకతీత పనులకు జియో మైసూర్ సర్వీసెస్ కంపెనీ 2013 అక్టోబర్ 21 తేదిన ప్రొసీడింగ్ నెంబర్ 747/ఎం 4/2004 పగిడిరాయి, బోల్లవానపల్లి, జొన్నగిరి, పగిడిరాయి కొత్తూరు తదితర గ్రామాలకు చెందిన రైతుల నుండి 597.20 హెక్టార్లను రైతుల నుండి లీజుకు తీసుకుంది. అందులో 1500 ఎకరాల మాత్రమే ఎకరాకు రూ.16000 వేలు ప్రకారం రైతుల నుండి జియో మైసూర్ సర్వీసెస్ కంపెనీ లీజు ద్వారా అగ్రిమెంటు కుదుర్చుకుంది. అప్పటినుండి ఇప్పటివరకు కంపెనీ రైతులకు అడపాదడప లీజు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. పగిడిరాయి గ్రామంలో చెన్నకేశవ స్వామి ఎండోమెంట్‌కు చెందిన ఇనాము భూమి సర్వేనెంబర్ 171 లో 31.67 ఎకరాలను కూడా కంపెనీ లీజుకు తీసుకున్నట్లు తెలుస్తుంది. రైతుల నుండి 1500 ఎకరాలు లీజుకు తీసుకున్న భూములలో ఎండోమెంటుకు చెందిన 31.67 ఎకరాల కూడా ఉంది. లీజు ఎవరికి ఇస్తున్నారో ఎవరి అకౌంట్‌లో వేస్తున్నారో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. 2013 నుండి 2023 వరకు గాను చెన్నకేశవ స్వామి ఎండోమెంట్ భూములకు దాదాపు రూ.40 లక్షల దాకా లీజు రావలసి ఉంది. జియో మైసూర్ సర్వీసెస్ కంపెనీ ఇనాం భూములకు సంబంధించి ఒక అకౌంట్లోకి రు.5.22.554 లక్షలు వేసినట్లు సమాచారం. ఇప్పటికే ఎండోమెంట్ అధికారులకు కొంతమంది గ్రామస్తులు జియో మైసూర్ సర్వీసేస్ కంపెనీ ప్రతినిధులపై ఫిర్యాదు చేయడంతో గత 15 రోజులు క్రితం గ్రామంలో ఇనాం భూములపై విచారణ చేపట్టారు. జియో మైసూర్ సర్వీసెస్ కంపెనీ ప్రతినిధులు అందుబాటులో లేకపోవడంతో ఈనెల 29కి విచారణ వాయిదా వేసినట్లు ఎండోమెంట్ అధికారులు తెలిపారు. అయినా కూడా 29న కంపెనీ ప్రతినిధులు విచారణకు రాకపోవడంతో వారిపై ఎండోమెంట్ అధికారులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.

ఆటో డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : కర్నూలు ట్రాఫిక్ డిఎస్‌పి ఎం.నాగభూషణం ఆధ్వర్యంలో కర్నూలు మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆటో డ్రైవర్స్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని, ఇన్సూరెన్స్ ఉన్న ఆటోలు మాత్రమే నడపాలని, ఎలాంటి యాక్సిడెంట్స్ కాకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు. ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా ఆటోలు నడపపాలని ప్రతి ఒక్కరూ యూనిఫామ్ ధరించాలని చెప్పారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర ట్రాఫిక్ నియమాలు పాటించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని అన్నారు. రాంగ్ రూట్‌లో ఆటోలను నడపరాదని, అతివేగంగా ఆటోలను నడపకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ , ఆర్ఎస్ఐ ఉసేన్ అహ్మద్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

రైలు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.15 లక్షలు ఇవ్వాలి

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి
- ఎపిడబ్ల్యుజెఎఫ్ కొవ్వొత్తుల నివాళి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రూ. 15 లక్షలు ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ రామాంజనేయులు, పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి నీలం సత్యనారాయణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ కల్లూరు మండల కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు పిజి. వెంకటేశ్వర్లు,పరమేష్ ఆధ్వర్యంలో శనివారం కల్లూరు మండలం జర్నలిస్టులు, ఫోటో గ్రాఫర్లతో కలిసి కల్లూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రమాదంలో మతి చెందిన అమరులకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి ఘన నివాళి అర్పించారు.కల్లూరు తహసీల్దార్ టివి.రమేష్ బాబు, మూడవ పట్టణ సిఐ మురళీధర్‌రెడ్డి, నగర సహాయ కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు వి.విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి నాగేంద్ర, యాదవ చైతన్య వేదిక వ్యవస్థాపకులు కంది వరుణ్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. వారు మాట్లాడారు. భారత రైల్వే చరిత్రలోనే అతిపెద్ద ప్రమాదంగా బాళేశ్వర్ ప్రమాదం ఒకటని అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం,రైల్వే అధికారులు స్థానిక యువత చేపట్టిన సహాయక చర్యలు అభినందనీయం అని కొనియాడారు. అదేవిదంగా ప్రమాద ప్రాంతంలో సహాయక చర్యల్లో పెద్దఎత్తున అధికారులు, కార్మికులు, యువత పాల్గొని సేవలు అందించిన వారికి కతజ్ఞతలు తెలియచేశారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ నగర నాయకులు ఎల్లాగౌడ్, మండల నాయకులు మధు, లక్ష్మి నారాయణ, వెంకటేశ్వర్‌రెడ్డి,ఆనంద్‌రెడ్డి, కుమార స్వామి, విఆర్ఒలు, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

కల్లూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎపిడబ్ల్యుజెఎఫ్ కొవ్వొత్తులతో నివాళి

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలి

కలెక్టర్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వినతి

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనను సిపిఐ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ, ఆ పార్టీ నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికే గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలు లబ్ధిదారులకు ఇవ్వకపోవడం పట్ల గృహాలు నిరుపయోగంగా మారాయన్నారు. వెంటనే లబ్ధిదారులకు వీటిని అందజేయాలన్నారు. జర్నలిస్టుల స్థలాల్లో అక్రమంగా మైనింగ్ పాల్పడుతున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు జగన్నాథం, మునెప్ప, రసూల్ , రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

టిజి.భరత్‌ను సన్మానిస్తున్న రోజా వీధి ప్రజలు

అవకాశం ఇస్తే కర్నూలును అభివృద్ధి చేస్తా

రోజా వీధిలో పర్యటించిన టిజి. భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలును అభివృద్ధి చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి భరత్ అన్నారు. శనివారం నగరంలోని రోజా వీధిలో ఆయన పర్యటించారు. సుంకులమ్మ ఆలయం వద్ద స్థానికులను కలిసి వారితో మాట్లాడారు. బూత్, వార్డు నాయకులతో మాట్లాడి ప్రజలతో మమేకం అవ్వాలని సూచించారు. తాను ఎమ్మెల్యే అయితే స్థానికంగా ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి మన్సూర్ అలీఖాన్, నేతలు భాస్కర్, లక్ష్మన్న, శ్రీను, సద్దాం, రఫిక్, అంజాద్, వలి, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్‌లో అసౌకర్యాలు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యాపారులు, వినియోగదారులు - పట్టించుకోని మేజర్ పంచాయతీ అధికారులు

ప్రజాశక్తి - హోళగుంద

హోళగుంద కూరగాయల సంత మార్కెట్ అసౌకర్యాల నడుమ నడుస్తోంది. వ్యాపారులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. హోళగుందతో పాటు 22 గ్రామాల ప్రజలు ఈ మార్కెట్‌లోనే కూరగాయలను కొనుగోలు చేస్తుంటారు. ఇక్కడ కనీస సౌకర్యాలు కూడా ఉండడం లేదు. ఈఏడాది వర్షాలు అధికం కురవడంతో మొత్తం బురదమయంగా మారింది. ఇటు వ్యాపారులు, అటు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూరగాయల మార్కెట్ ద్వారా వచ్చే ఆదాయం మేజర్ పంచాయతీకి చేరుతోంది. కనీసం గ్రావెల్ కూడా వేయకపోవడం బాధాకరంగా ఉందని వినియోగదారులు వాపోతున్నారు. పంచాయతీ అధికారికి, సర్పంచికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

హోళగుంద కూరగాయల మార్కెట్

కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదు

కూరగాయల మార్కెట్‌లో తమ సొంత ఖర్చులతో టెంట్లు ఏర్పాటు చేసుకున్నామని, మేజర్ పంచాయతీ అధికారులు వచ్చిన ఆదాయం మాత్రం తీసుకుంటున్నారని వ్యాపారులు పేర్కొంటున్నారు. అకాల వర్షాల కారణంగా కూరగాయల వ్యాపారం చేసుకుంటున్నామని, తమ పరిస్థితి పంచాయతీ అధికారులు కళ్లెదురుగా కనపడినా రోడ్డుకిరువైపులా గ్రావెల్ వేయాలన్న ఆలోచన కూడా వారికి రాకపోవడం బాధాకరమని వాపోతున్నారు.

మార్కెట్‌లో దుర్వాసన వెదజల్లుతోంది

కూరగాయల మార్కెట్‌లో దుర్వాసన వెదజల్లుతోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇక్కడ చికెన్, మటన్ షాపులు ఉండడం, అధిక వర్షాలు కురవడం, రాత్రి వేళలో పందులు, పశువులు సంచరిస్తుండడంతో కాయగూరల మార్కెట్‌లో దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు అధిక సంఖ్యలో సంచరిస్తుండడంతో డెంగీ, మలేరియా వంటి రోగాల బారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కూరగాయల మార్కెట్‌లో గ్రావెల్ వేసి, శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న సభ్యులు

సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యం పదిలం

- రోటరీ క్లబ్ సభ్యులు బసవరాజు, విట్టా రాజేష్, శివరాం

- ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ

ప్రజాశక్తి - ఆదోని

సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని రోటరీ క్లబ్ సభ్యులు బసవరాజు, విట్టా రాజేష్, శివరాం తెలిపారు. శనివారం ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా రోటరీ, ఆదోని సైక్లింగ్, మహిళా సైక్లింగ్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రోజూ వ్యాయామంలో సైక్లింగ్ చేయడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వ్యాయామం లేకపోవడం వల్ల శారీరకపరమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. సైక్లింగ్ చేయడం వల్ల మంచి ఉల్లాసం, మనస్సుకు ప్రశాంతత ఉంటుందని సైక్లిస్టులు పేర్కొన్నారు. నేషనల్ ఇన్స్యూరెన్స్ వారి సహాయ, సహకారంతో రేస్‌లో పాల్గొన్న వారికి చల్లని పానీయాలు స్పాన్సర్ చేశారు. ప్రతేడాది జూన్ 3న ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి ఎమ్మిగనూరు రోడ్డు బైచిగేరి వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. యోగా గ్రూపు మహిళలు అనురాధ, సుజాత, రుక్మిణి, విట్టా శ్రావణి, వినీత, చిన్నారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదానికి గురైన సీనియర్ అసిస్టెంట్

ప్రమాదానికి గురైన మధు స్వామి ఇంటికెళ్లి పరామర్శిస్తున్న గుమ్మనూరు నారాయణ

మధు స్వామికి నారాయణ పరామర్శ

ప్రజాశక్తి - చిప్పగిరి

గతవారం రోజుల క్రితం కర్నూలు కలెక్టర్ కార్యాలయానికి వెళ్తూ కర్నూలు దగ్గర యాక్సిడెంట్‌కు గురైన సీనియర్ అసిస్టెంట్ మధు స్వామిని ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ మాట్లాడారు. చిప్పగిరి తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా మధు స్వామి విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈయనతో పాటు విఆర్ఒ చంద్ర నాయక్ బైక్‌పై కర్నూలుకు వెళ్తూ కర్నూలు సమీపంలో డివైడర్‌ను ఢీకొట్టారని చెప్పారు. కర్నూలు నుంచి డిశ్చార్జి అయ్యి రావడంతో గుంతకల్లు పట్టణంలో మధు స్వామి గృహానికి వెళ్లి కుటుంబ సమేతంగా పరామర్శించి, ధైర్యాన్ని చెప్పినట్లు తెలిపారు. విఆర్ఒ చంద్ర నాయక్, మధు స్వామి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైసిపి యువ నాయకులు శ్రీధర్, అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

- డిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మల్లికార్జున

ప్రజాశక్తి - ఆదోని

గ్రూప్-2 పోస్టులతోపాటు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని డిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మల్లికార్జున డిమాండ్ చేశారు. శనివారం ఆదోనిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏళ్ల తరబడి ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులు నష్టపోతున్నారని తెలిపారు. ఉద్యోగాల భర్తీలో ప్రతిబంధకంగా ఉన్న జిఒ 275ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విభాగాల్లో ఖాళీ పోస్టులకు సంబంధించిన ఉద్యోగుల భర్తీకి నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరారు.

ప్రభుత్వ పథకాలు వివరిస్తున్నఎమ్మెల్యే సుధాకర్ ఎంపిపి వెంకటేశ్వరమ్మ

'గడపగడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే సుధాకర్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం , నందనపల్లె భూపాల్ నగర్‌లో శనివారం కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే ప్రతి ఇంటి గడపకు వెళ్లి వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో వారికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ధిపొందింది వారికి వివరించారు. వారి సమస్యలు తెలుసుకొని సంబంధించిన అధికారులను, సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కొండూరు మాధురి, ఎంపిపి వెంకటేశ్వరమ్మ, జడ్‌పిటిసిలు ప్రసన్నకుమార్, గిరిజోన్, మాజీ మండలం ఉపాధ్యక్షులు వాసు, ఎంపిటిసి జ్యోతి, సింగల్ విండో చైర్మన్ శేషిరెడ్డి, వెంకటేశ్వర్లు, అనిల్‌బాష, అబ్దుల్లా, మజీద్, వెంకటేశ్వర్‌రెడ్డి ఏసేపు, సురేష్, మురళి కృష్ణ, శివరాముడు, సచివాలయం సిబ్బంది, వాలంటరీలు, అధికారులు పాల్గొన్నారు.

ఉచిత కంటి మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

ప్రజాశక్తి - ఆదోని

వైద్య శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న నిర్వాహకులు

ఆర్యవైశ్య ఆఫీషియల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్, అవోపా మహిళా విభాగ్ ఆదోని వారి ఆధ్వర్యంలో విశ్వభారతి హాస్పిటల్ కర్నూలు వారి సౌజన్యంతో కాకుబాల్ నాగేష్ సమక్షంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి ఆపరేషన్ మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. వాసవీ కల్యాణ మండలపంలో జరిగిన శిబిరంలో 853 మంది రోగులకు కంటి పరీక్షలు చేశారు. వీరిలో 258 కంటి ఆపరేషన్లు చేయాల్సిన అవసరం ఉన్నందున ఎంపిక చేసినట్లు అవోపా ప్రెసిడెంట్ వంకదారి శ్రీనాథ్ గుప్త తెలిపారు. ఆపరేషన్ కోసం వెళ్లే వారికి రవాణా సౌకర్యం, భోజన వసతి కల్పిస్తామని చెప్పారు. మరిన్ని సేవా కార్యక్రమాలు దాతల సహకారంతో నిర్వహిస్తామన్నారు. అధ్యక్ష, కార్యదర్శులు వంకదారి శ్రీనాథ్ గుప్త, మిరియాల శ్రీధర్, సభ్యులు ప్రతాప్, ఈరన్న, రత్నయ్య, రంగనాయకులు, రాంప్రసాద్, రమేష్, మహిళా విభాగ్ కార్యదర్శి మమతశ్రీ, సభ్యులు హిమబిందు, గీత, పూజ, కీర్తి, తులసి, సౌజన్య, సంధ్య, శోభ, సంతోషి పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి హాజరయిన ప్రజలు

బాల్య వివాహాలను అరికట్టాలి

- ఎంపిడిఒ గీతావాణి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

బాల్య వివాహాలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిడిఒ గీతావాణి తెలిపారు. శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ భవనంలో 'బాల్యవివాహాలను నిరోధించడం' అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ గీతావాణి, తహశీల్దార్ వెంకటలక్ష్మి, సిడిపిఒ నిర్మలాదేవి, తాలూకా పోలీసు స్టేషన్ ఎస్ఐ గోపాల్ రెడ్డి మాట్లాడారు. బాల్య వివాహాలు జరిగినట్లు గుర్తిస్తే అందుకు బాధ్యులైన తల్లిదండ్రులు, పురోహితులు, పాస్టర్లు, ఖాజీలపై కూడా కేసులు నమోదు చేయాలని తెలిపారు. అప్పుడే బాల్య వివాహాలను అరికట్టగలుగుతామని అన్నారు. బాల్య వివాహాల నిర్మూలన, బాలికలపై లైంగిక వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి అంశాలపై చర్చించారు. పేదరికం, నిరక్షరాస్యత వంటివి బాల్య వివాహలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. బాల్య వివాహాల చట్టంపై గ్రామస్థాయిలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలపై జరుగుతున్న లైంగిక దాడుల విషయంలో పాఠశాల స్థాయి నుంచే బాలికలకు అవగాహన కల్పించి వాటిని ఎదిరించే విధంగా చిన్నారులను సిద్ధం చేయాలని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ మహిళా పోలీసులు, ఎఎన్ఎంలు, విఆర్ఒలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ గీతావాణి

ఆర్అండ్‌బి రోడ్డు దెబ్బతినేలా ట్రాక్టర్‌తో దున్నిన వైనం

ఆర్అండ్‌బి రోడ్డు దెబ్బ తినేలా స్థలాన్ని ట్రాక్టర్‌తో దున్నేశారు...

- పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరి, గుంతకల్లు మధ్య ఆర్అండ్‌బి రోడ్డు స్థలాన్ని దున్నేశారు. సంబంధిత ఆర్అండ్‌బి అధికారులు చూసి పట్టించుకోవడం లేదు. కలెక్టర్ పట్టించుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. గుంతకల్లు నుంచి ఆలూరుకు వెళ్లే ప్రయాణికులు విలేకరులతో మాట్లాడుతూ... గుంతకల్లు, చిప్పగిరి ఆర్అండ్‌బి రోడ్డు పక్క వరకు స్థలాన్ని దున్నేసి ఆక్రమణకు పాల్పడుతున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్అండ్‌బి డబుల్ రోడ్డు పక్కన ఆర్అండ్‌బి స్థలంలో ట్రాక్టర్‌తో రోడ్డు పక్కన స్థలాన్ని దున్నేశారని తెలిపారు. ప్రయాణికులు రోడ్డు దిగితే మడకల దున్నిన స్థలంలో కిందపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కలెక్టర్ స్పందించి ఆర్అండ్‌బి రోడ్డు పక్కన దున్నిన స్థలాన్ని కాపాడాలని కోరారు. వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణ శివారులోని నెట్టేకల్ క్రాస్ రోడ్డు వద్ద శనివారం బైక్‌ను లారీ ఢీకొట్టడంతో తిరుమల నగర్‌కు చెందిన కురువ శరత్ (34) అనే మృతి చెందారని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆదోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మృతి చెందిన శరత్ (ఫైల్)

పాఠశాల గదిలో అంగన్వాడీ బాలామృతం బుగ్గి పాలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రభుత్వం నుంచి మంజూరైన బాలామృతం విద్యుదాఘాతంతో బుగ్గిపాలయినట్లు ఐసిడిఎస్ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి బాయి తెలిపారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలోని ఒక గదిలో నిల్వ ఉంచిన బాలామృతం వస్తువులు కాలిపోయాయి. గదిలో జరిగిన విద్యుదాఘాతం వల్ల ఈ అగ్ని ప్రమాదం జరిగిందని అధికారులు చెబుతుండగా ఇది విద్యుత్ ప్రమాదం కాదని, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిటికీ ద్వారా నిప్పంటించి చేసిన తుంటరి పనిగా మరికొందరు అంటున్నారు. విషయం తెలుసుకున్న వైసిపి మండల ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య సంఘటనా స్థలానికి చేరుకుని ఎమ్మిగనూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపు చేయడంతో కొంత మేర ప్రమాదం తప్పింది. బాలామృతం వస్తువులను మంత్రాలయం, కోసిగి మండలాల అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేశారు. కౌతాళం, పెద్దకడబూరు మండలాలకు పంపిణీ చేయాల్సిన వస్తువులు కొంత మేర అగ్ని కి ఆహుతైనట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి బాయి తెలిపారు.

రాఘవేంద్రుని దర్శించుకున్న కర్ణాటక మంత్రి బోసరాజు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని కర్ణాటక రాష్ట్ర జలవనరుల శాఖలోని చిన్న నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఎస్.బోసరాజు దర్శించుకున్నారు. శనివారం దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు శ్రీమఠం మేనేజర్ ఎస్.కె.శ్రీనివాసరావు, ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారి శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ఆయనను కుశల ప్రశ్నలు వేసి, మెమొంటో అందజేసి ఆశీర్వదించారు.

వెల్దుర్తిని సందర్శించిన ప్రత్యేకాధికారి ప్రద్యుమ్న

వెల్దుర్తి -ప్రజాశక్తి

కర్నూలు జిల్లా ప్రత్యేక అధికారి రోడ్లు, భవనాలు శాఖ సెక్రెటరి పిఎస్ ప్రద్యుమ్న శనివారం మండల కేంద్రంలోని ఆర్‌బికె -1 అంగన్వాడీ -8లను పరిశీలించారు. ఆర్‌బికె.కియోస్క్ యంత్ర మంత్ర పనితీరు తెలుసుకున్నారు. దాని ద్వారా రైతులకు అందిస్తున్న సేవల పై వ్యవసాయ అధికారుల ద్వారా ఆరా తీశారు. కౌలు రైతు కార్డుల జారి వారికి మరింత సేవలందించే వివరాలపై వాకబు చేశారు. నోటీసు బోర్డు పరిశీలించారు. సబ్సిడీపై రైతులకందిస్తున్న వేరుశనగ విత్తనాలను పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం చేరుకొని పిల్లలకు కోసం చేస్తున్న సేవలపై ఐసిడిఎస్ అధికారులు సిబ్బందితో ఆరా తీశారు. పిల్లల బరువు, ఎత్తులను కొలిచే విధానాలను పరిశీలించారు. గుడ్డు సైజ్ చిన్నగా ఉండడం, టాయిలెట్లు లేకపోవడం పై ఆరా తీశారు. కాంపౌండ్ వాల టాయిలెట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. వెల్దుర్తి అర్ అండ్‌బి ప్రధాన రహదారులలో ఆక్రమణలు, రహదారి విస్తరణ పై నివేదిక అందించాలని తన శాఖ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా జెడిఎ వరలక్ష్మీ , ఐసిడిఎస్ పిడి ఉమామహేశ్వరి, తహశీల్దార్ రాజేశ్వరీ , ఎంపిడిఒ శ్రీనివాసరావు, ఎఒ అక్బర్ బాష, పీ అర్ఎఇ సురేంద్రనాథ్ రెడ్డి, వెల్దుర్తి సూపర్ వైజర్ శోభారాణి విఎఒ ప్రమీల ఉన్నారు.

కార్యాలయం ఇక్కడ.. విధులు ఎక్కడ..?

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో ప్రజలకు, విద్యుత్ వినియోగదారులకు మరింత సేవలందించేందుకు జూనియర్ అకౌంట్ ఆఫీసర్ వారి ఉప రెవెన్యూ కార్యాలయాన్ని ప్రారంభించి రెండేళ్లవుతోంది. కార్యాలయం ఏమో ఇక్కడే ఉంది.. అందులో విధులు నిర్వహించే జూనియర్ అకౌంట్ ఆఫీసర్, ఎల్‌డిసి, యుడిసి కంప్యూటర్ ఆపరేటర్లు ఎక్కడా కనిపించడం లేదని ప్రజలు, వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఎస్ఇ ఆలూరు విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయానికి వచ్చినప్పుడు ఆయన దృష్టికి తీసుకురాగా తక్షణమే వారిని నియమించి ఇక్కడే విధులు నిర్వహించాలని ఆలూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్, అసిస్టెంట్ ఇంజినీరింగ్‌ను ఆదేశించారు. ఇప్పటివరకు వారి జాడలేదు. కార్యాలయంపై బోర్డునైనా తొలగించాలని, లేదా వినియోగదారులకు సేవలందించేందుకు జూనియర్ అకౌంట్ ఆఫీసర్, ఎల్‌డిసి, యుడిసి ఆపరేటర్లను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆలూరు ఉప రెవెన్యూ కార్యాలయం

శుభ్రతతో మానసిక ఆరోగ్యం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

శుభ్రతతో మానసిక ఒత్తిడి మనసుకు ఆహ్లాదం కలుగుతుందని జిల్లా కేంద్ర గ్రంథాలయం డిప్యూటీ గ్రంథాలయ అధికారిని వి.పెద్దక్క చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కర్నూలు జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు శనివారం ఉదయం జగనన్న స్వచ్ఛ గ్రంథాలయంలో బాగంగా మనం మనగ్రంథాలయంను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనేకార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వి.పెద్దక్క మాట్లాడుతూ మనగ్రంథాలయంను శుభ్రంగా ఉంచుకోవాలన్న మన పరిసరాల పరిశుభ్రత, పరిరక్షణ పాటించాలన్నారు. తద్వారా మానసిక ఒత్తిడి నివారణకు, మనమనస్సుకు ఆహ్లాదం కల్పిస్తుందన్నారు. మంచి ఆరోగ్యంతోపాటు మంచి విజ్ఞానం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్లు వజ్రాల గోవిందరెడ్డి, ఎస్. బాష,ఈశ్వరమ్మ ,ఉమ తదితరులు పాల్గొన్నారు.

పాడుదాం..ఆడుదాం...పోరాడుదాం

- రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్

ప్రజాశక్తి - ఆదోని

రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో అరుణోదయ విమలక్కతో కలిసి నీటి కోసం పాడుదాం, నిధుల కోసం ఆడుదాం, నియామకాల కోసం పోరాడుదామని రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్ కోరారు. శనివారం రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ కార్యాలయంలో 30న జరిగే రాయలసీమ కళా జాతా, రాయలసీమ కళా రూపాల ప్రదర్శన కరపత్రాలను ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశ, రాష్ట్ర రాజకీయ రంగాలకు ఉద్దండులైన రాజకీయ వేత్తలను అందించిన రాయలసీమ ప్రాంతం సామాజిక, ఆర్థిక రంగాల్లో పాతాళంలోకి నెట్టివేయబడిందన్నారు. ఇక్కడి ప్రజల జీవన స్థితిగతులను, మౌలిక అవసరాలను, తాగు, సాగు నీటిని అందించడంలో పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. రాయలసీమ సమగ్ర అభివృద్ధి కోసం, కరువు, వలసల నివారణ కోసం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. 30న చేపట్టే కార్యక్రమంలో ప్రజా, విద్యార్థి సంఘాలు, రైతులు పెద్దఎత్తున పాల్గొని ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలన్నారు. ఆర్‌సిసి రాష్ట్ర నాయకులు రాజకుమార్, సుధాకర్, రవి వర్మ, శాంతరాజు, శీను, వెంకటేష్, రాయలసీమ కళావేదిక జిల్లా అధ్యక్షులు రామ్ చరణ్, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు తిరుమలేష్ పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మహారాజశ్రీ ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు.
E.P. No.146/2018 in O.S.No.41/2017.
చాకలి పాండురంగయ్య- అర్జీ దారు/డిక్రీహోల్డరు.
vs-
పల్లె శివన్న గౌడు -రెస్పాండెంటు/జడ్జిమెంటు డెబిటారు
వేలం ప్రకటన
యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా అర్జీదారు/డిక్రీహోల్డరు తన బాకీ మొత్తం రాబట్టుట కొరకు గాను క్రింద కనపరిచిన షెడ్యూలు ఆస్తులను పైన కనపరచిన కోర్టు నందు వేలం వేయవలెనని కోరియున్నారు. పైన కనబరిచిన కోర్టు వారు క్రింద కనపరిచిన షెడ్యూలు ఆస్తులను తేదీ 13-06-2023 ఉదయం 10:30 నిమిషములకు వేలము వేయబడును. ఆసక్తి గలవారు. సదరు వేలములో పాల్గొనవచ్చును.
షెడ్యూలు
1వ లాటు నంద్యాల రి.డి, ఆత్మకూరు స. రి .డి పరిధిలోని వడ్లరామాపురం గ్రామములోని పొలము వివరము సర్కారు ఖుష్కిబీ సర్వే నెంబరు-47బీ విస్తీర్ణం AC.0-75, చేని పేరు" పీసు రావు చేను"
చెక్కుబంది: తూర్పు-కాసారపు సువర్ణమ్మ వగైరాల. పొలము
పడమర : కాసారపు సువర్ణమ్మ పొలం
ఉత్తరం : చిన్న నాగన్న పొలము
దక్షిణం : K. చిన్న నాగన్న పొలము.
మార్కెటు విలువ రూ 2,00,000-00
2వ లాటు నంద్యాల రి.డి.బీ ఆత్మకూరు స.రి.డి, పరిది లోని వడ్ల రామాపురం గ్రామం లోని పొలం వివరము. సర్కారు ఖుష్కిబీ సర్వే నెంబరు-46బీ విస్తీర్ణం Ac.0-46బీ చేని పేరు"చెంచి రెడ్డి చేను"
చెక్కుబంది : తూర్పు: వెంకటస్వామి గౌడు పొలము
పడమర : రస్తా
ఉత్తరం : శ్రీకాంత్ రెడ్డి పొలము
దక్షణం : M. లింగారెడ్డి పొలము
మార్కెట్ విలువ రూ 1,00,000-00
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
వేలంతేది : 13-06-2023
ఉదయం 10:30 నిమిషములకు
శ్రీ నాయినేని సురేష్ కుమార్, B.Com, B.L.,
న్యాయవాది, ఆత్మకూరు
సెల్ నెంబరు: 9440590914

KURNOOL MUNICIPAL CORPORATION
e-Procurement Notice
Tender Notice No.12-1 to 12-2/General Funds/EE&SE/Knl/23-24, dt.01-06-2023 (3 days Short Tender) & Tender Notice No.12-3 to 12-8/General Funds/EE&SE/Knl/23-24, dt.01-06-2023 (7 days Short Tender) Tender Notice No.12-9 to 12-16/General Funds/EE&SE/Knl/23-24, dt.01-06-2023 & Tender Notice No.5-1/MP LADS/EE&SE/Knl/23-24, dt. 01-06-2023 (3 days Short Tender).

Name of the Scheme	General Funds/MP Lads (3days short Tender)	General Funds (7days short Tender)	General Funds
No. of Works	02/01	06	08
Bid document download starting date	05/06/2023 at 5:30 P.M.	06/06/2023 at 5:30 P.M.	06/06/2023 at 5:30 P.M.
Bid document download end date	08/06/2023 at 4:00 P.M.	13/06/2023 at 4:00 P.M.	21/06/2023 at 4:00 P.M.
Last Date & Time for receipt of Bids	08/06/2023 at 5:00 P.M.	13/06/2023 at 5:00 P.M.	21/06/2023 at 5:00 P.M.
Commerical Bid Opening Date	08/06/2023 at 5:30 P.M.	13/06/2023 at 5:30 P.M.	21/06/2023 at 5:30 P.M.

Further details can be seen @ e-procurement market place at www.tender.eprocurement.gov.in. A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool. For contact 9849908497, 8008403996
Sd/- A. BHARGAV TEJA, I.A.S.,
Commissioner,
Kurnool Municipal Corporation, Kurnool.

సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ పిఎస్ ప్రద్యుమ్న

సిఎం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం
- మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- 8న విజయవాడలో బహిరంగ సభ

ప్రజాశక్తి - నంద్యాల

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి పిఎఫ్, ఇఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఎపిమున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్రఅధ్యక్షులు నాగభూషణం, రాష్ట్రకార్యదర్శి తిరుమలరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిలా ్లఉపాధ్యక్షులు తోటమద్దులు, పట్టణఅధ్యక్ష,కార్యదర్శులులక్ష్మణ్, కె.మహమ్మద్‌గౌస్ డిమాండ్ చేశారు. శనివారం బస్సుజాతా నంద్యాలకు చేరుకుంది. బేతంచెర్ల , డోన్ మీదుగా నంద్యాల మున్సిపాలిటీ కేంద్రంలోకి జాతా ప్రవేశించింది. అక్కడినుంచి సాయంత్రం కడప జిల్లా జమ్ములమడుగులోకి ప్రవేశించింది. అంతకు ముందు నంద్యాల శ్రీనిధి సెంటర్ నుండి శ్రీనివాస సెంటర్ వరకుర్యాలీగా వెళ్లి అనంతరం మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ యూనియన్ కార్యదర్శి భాస్కరాచారి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పనిచేసే కార్మికులకు జిఒ. నెం. 7 ప్రకారం స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలను అమలు చేసి, ప్రతి కార్మికునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. నంద్యాల మున్సిపాలిటీలో అక్రమంగా తొలగించిన 44 మంది కార్మికులకు హైకోర్టు తీర్పు ప్రకారం 18 నెలల వేతనాలు చెల్లించాలని అన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల ందరికీ హెల్త్ అలవెన్సులు, రిస్క్, అలవెన్సులు వర్తింప చేయాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని కోరారు. రాజకీయపార్టీల నాయకులు, అధికారుల వేధింపులను ఆపాలని, మున్సిపల్ స్కూళ్లలో పనిచేసే స్వీపర్లను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి ఒపిఎస్‌ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయ కులు కృష్ణయ్య, రామకృష్ణ, సిద్దయ్య, భారీగా కార్మికులు పాల్గొన్నారు.

డోన్ : మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్రఅధ్యక్షులు నాగభూషణం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి మే 31న ఇచ్ఛాపురం, హిందూపురంల నుండి రెండు ప్రచార జాతాలు బయలుదేరాయన్నారు. హిందూపురం నుండి బయలుదేరిన ప్రచార జాత శనివారం డోన్‌కు చేరింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర జరిగిన ప్రచార జాత కార్యక్రమానికి సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదన్నారు. పెరిగిన పట్టణ జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. వారికి పనిముట్లు, చెప్పులు,సబ్బులు, నూనెలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. ఈ రెండు ప్రచార జాతాలు ఈనెల 8న విజయవాడ చేరుకుంటాయని, అదే రోజు మున్సిపల్ కార్మికులతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఆ సభలో ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామన్నారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ముత్యాలరావు, రాష్ట్ర కార్యదర్శి నాగేంద్రబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, ఎటిఎం నాగరాజు, గోపి, ప్రజానాట్యమండలి నాయకులు శ్రీనివాసులు, రామాంజనేయులు, పుల్లన్న, సిఐటియు మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు, కోశాధికారి శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప, ఉపాధ్యక్షులు పెద్ద ఎల్లయ్య, దేవదానం, సుధాకర్, ఆవులయ్య, ఏసు, నాగరాజు, మధు,హైమారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

మాట్లాడుతున్న నాయకులు

వారంలోపు భూ సేకరణ పరిహారం పూర్తి చేయాలి

జిల్లా స్పెషల్ ఆఫీసర్, రవాణా,రోడ్లు, భవనాల శాఖ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జాతీయ రహదారులకు భూసేకరణ పూర్తి చేయడంతో పాటు సంబంధిత ప్రాజెక్టుల పనులు పూర్తయ్యేంతవరకు రెవిన్యూ అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని, వారం రోజుల్లో పరిహారం పంపిణీ చేయాలని స్పెషల్ ఆఫీసర్, రవాణా, రోడ్లు, భవనాల శాఖ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ రహదారుల భూసేకరణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సామూన్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి, నంద్యాల, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, వెంకటరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి.ఎస్.ప్రద్యుమ్న మాట్లాడుతూ జిల్లాలో ఎన్‌హెచ్ 340 బి కింద సోమయాజు పల్లె నుండి నుంచి డోన్ వరకు వున్న నాలుగు లైన్ల రహదారిలో 52.74 హెక్టాలలో ఉన్న భూములకు 3జి అవార్డులు నెల రోజుల్లో పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని డోన్ ఆర్డిఓను ఆదేశిం చారు. ఎన్.హెచ్ 167 కె జాతీయ రహదారికి సంబంధించి ప్యాకేజీ -4 కింద కల్వకుర్తి నుండి నంద్యాల వరకు సేకరించిన భూములకు సంబంధించి పరిహారం చెల్లింపు అంశాలపై మార్కెట్ ధర నిర్ణయించి రైతుల్లో అవగాహన పెంపొందించాలని జాయింట్ కలెక్టర్‌ను సూచించారు. నంద్యాల నుండి జమ్మలమడుగు వరకూ ఉన్న జాతీయ రహదారి సంబంధించి అడిషనల్ 3జీ ప్రతిపాదనలను పంపాలన్నారు. జాతీయ రహదారి 340సికి సంబంధించి నందికొట్కూరు నుండి ఆత్మకూరు వరకు సేకరించిన భూములకు అవార్డు పాసైన రైతులకు రూ.40 కోట్ల పరిహారం మొత్తాలను వారం రోజుల్లో అందజేయాలని జాతీయ రహదారి ప్రాజెక్టు డైరెక్టర్ తరుణ్‌ను స్పెషల్ ఆఫీసర్ ఆదేశించారు. సమావేశంలో ఎన్‌హెచ్ ప్రాజెక్టు డైరెక్టర్లు, ఆర్అండ్బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉపకార వేతన పరీక్ష ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన జాతీయ ఉపకారవేతన పరీక్ష కు సంబంధించిన ఫలితాలు విడుదలైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం. అనురాధ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిఇఒ వారి కార్యాలయంలో గానీ లేదా ప్రభుత్వ పరీక్షల సంచాలకుల వారి వెబ్సైటు www.bse.ap.gov.in నందు గానీ ఫలితములు తెలుసుకొనవచ్చునన్నారు. ఎంపిక అయిన విద్యార్థుల మెరిట్ కార్డ్‌లు త్వరలో సంబంధిత డిప్యూటీ విద్యాశాఖాధికారి కార్యాలయమునకు విద్యామంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారి నియమాల ప్రకారం ఎంపిక అయిన పంపబడతాయన్నారు. జాతీయ విద్యార్థులు వెంటనే ఏదయినా జాతీయ బ్యాంక్ నందు విద్యార్థి పేరున సేవింగ్స్ అకౌంటు తీసుకుని, తండ్రి లేదా తల్లిని జాయింట్ చేసుకొనవలెనని, విద్యార్థి ఆధార్ నెంబరును మాత్రమే అకౌంటుకు జతపరచవలెనని ఆమె తెలిపారు. సేవింగ్స్ అకౌంటు కాకుండా వేరే విధమైన అకౌంట్లు (సుకన్య, ఫిక్సడ్ డిపాజిట్ మొదలగునవి) పని చేయవని విద్యార్థి పేరు, తండ్రి పేరు, పుట్టిన తేదీ మెరిట్ కార్డులో ఉన్న విధంగానే ఆధార్ కార్డ్ లోనూ, బ్యాంకు పాస్ బుక్‌లోనూ ఒక్క అక్షరం కూడా తేడా లేకుండా ఉండేలా ఏర్పాటు చేసుకొనవలెనని జిల్లా విద్యాశాఖాధికారి వెల్లడించారు.

నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో ఫర్టిలైజర్స్ డీలర్లలో అలజడి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నకిలీ విత్తనాలు విక్రయించే వ్యక్తులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సామూన్ హెచ్చరికలు జారీ చేసారు. జిల్లాలోని విత్తనాల బెడదను నివారించేం దుకులి శనివారం నాడు పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లోని విజేత పెస్టిసైడ్స్, ఆర్కె ఎంటర్ప్రైజెస్ ఎరువుల దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్లను, బిల్లు బుక్స్, పురుగు మందుల లైసెన్సు లను, ట్రేడ్ లైసెన్స్ లను కలెక్టర్ పరిశీలించారు. స్టాక్ బోర్డ్‌లో పురుగు మందులు, ఎరువుల లభ్యత ఎమ్మార్పీ రేట్లను ప్రదర్శించాలని కలెక్టర్ మందలించారు. అయితే కలెక్టర్ రాకను గమనించిన ఫర్టిలైజర్ యాజమాన్లు ఉన్నపలంగా తమ దుకాణలను మూసేశారు. ఈ విషయాన్ని గమనించిన కలెక్టర్ సీరియస్‌గా తీసుకొని వ్యవసాయ అధికారులు రప్పించి ఫర్టిలైజర్స్ దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్మకాలపై కొరడా జులిపించాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులు కొన్న విత్తనాలు, ఎరువులకు రశీదులు అందించాలని, ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయిస్తే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు నంద్యాల పట్టణం ఎన్జీఓస్ కాలనీ లోని మన బడి నాడు నేడు కింద పురపాలక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం బాలాజీ కాంప్లెక్స్ సమీపంలో పారిశుధ్య పనులను పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

ఎరువుల దుకాణంలో స్టాక్ బోర్డును పరిశీలిస్తున్న కలెక్టర్

మాట్లాడుతున్న ఎస్‌టియు నాయకులు

ఖాళీల జాబితాలో పోస్టులను బ్లాక్ చేయడం సరికాదు : ఎస్‌టియు

ప్రజాశక్తి - బేతంచర్ల

ఉపా ధ్యాయ పోస్టులు ఖాళీల జాబితాలో పోస్టులను బ్లాక్ చేయడం సమంజసం కాదని ఎస్‌టియు నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎస్ అజాం బేగ్ అన్నారు. శనివారం నాడు బేతంచెర్ల మండల కేంద్రంలోని ప్రాంతీయ కార్యాలయం నందు మండల ప్రధాన కార్యదర్శి మల్లేశ్వరుడు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అజాంబెగ్ మాట్లాడుతూ బదిలీల ప్రక్రియకు ముందు విద్యాశాఖ అధికారులు నిర్వహించిన జూమ్ సమావేశంలో ఉన్నత పాఠశాలలో గణితం, భౌతిక, ఆంగ్ల, జీవశాస్త్రములకు సంబంధించిన ఒక్క పోస్ట్ కూడా బ్లాక్ చేయకుండా పెడతామని చెప్పి ఇప్పుడు విద్యాశాఖ అధికారులు మాట మార్చడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని పోస్టులు ఖాళీ జాబితాలో ప్రదర్శించాలని ఆయన కోరారు. సమావేశంలో ఉపాధ్యాయులు బలరాముడు, కృష్ణారెడ్డి ,వెంకటేశ్వర్లు, పుల్లయ్య,మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు వరాలు కరవు..!

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ వారంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పత్తికొండలో పర్యటించారు. రైతు భరోసా పంపిణీ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఆయన ప్రసంగంలో పత్తికొండ మినహా జిల్లాకు వరాలు ప్రకటించలేదు. ప్రకటించిన వాటిలోనూ ఇప్పటికే ఇచ్చిన హామీలు ఎప్పుడు శంకుస్థాపన చేస్తామనేది చెప్పారంటే. జూలై ఆగస్టు నెలలో టమోటో జ్యూస్ ఫ్యాక్టరీకి, నేషనల్ లా యూనివర్సిటీకి శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. పత్తికొండలో బీసీ బాలికల వసతి గహం ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేశారు. ఇవి మినహా జిల్లాలోని ప్రాజెక్టుల గురించి గానీ జిల్లా అభివృద్ధి గురించి కానీ ఎక్కడా మాట్లాడలేదు. జిల్లాలో విద్య వైద్య తదితర రంగాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకోబోనున్న చర్యల ప్రస్తావన లేకుండానే ప్రసంగాన్ని ముగించారు.

నిర్బంధం.. : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పత్తికొండ సందర్భంగా సిపిఎం నాయకులపై నిర్బంధం ప్రదర్శించారు. పలువురిని హౌస్ అరెస్ట్ చేశారు. గురువారం ఉదయం 7 గంటల నుండి సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్దుల్ దేశాయ్ ,ఆవాజ్ నగర కార్యదర్శి ఎస్ఎండి షరీఫ్ లను వన్ టౌన్ పోలీసులు గహ నిర్బంధం చేశారు. మంత్రి పర్యటన ముగించుకొన్న తరువాత మధ్యాహ్నం పోలీసులు అక్కడి నుండి వెళ్లిపోయారు.

నిరసన తెలిపిన జర్నలిస్టులు.. జర్నలిస్టు డిమాండ్స్ డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏపిడబ్లూజేఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ళ స్థలాలు, ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులను నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఎఐపిఇయు రాష్ట్ర మహాసభ : అఖిల భారత పోస్టల్ ఉద్యోగుల సంఘం (ఎఐపిఇయు) పోస్ట్మాన్, ఎంటిఎస్ 3వ ద్వైవార్షిక రాష్ట్ర మహాసభ కర్నూలు నగరంలో నిర్వహించారు. బిఎఎస్ కళ్యాణ మండపంలోని ఎన్ఎస్ మూర్తి సభా ప్రాంగణంలో మహాసభ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత జాతీయ జెండాను సిహెచ్.నరసింగరావు, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్ (ఎన్ఎఫ్ఎపిఇ) జెండాను ఎఐపిఇయు సర్కిల్ కార్యదర్శి సిహెచ్.విద్యాసాగర్ ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు నివాళు లర్పించారు. రెండో రోజు రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు.

పీలేరు ప్రమాదంలో నంద్యాల వాసులు మృతి

- ఒకరి పరిస్థితి విషమం, 8 మందికి గాయాలు

ప్రజాశక్తి-పీలేరు/నంద్యాల కలెక్టరేట్

అన్నమయ్య జిల్లా పీలేరు జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల వాసులు నలుగురు మృతిచెందారు. వివరాల్లోకి వెళితే...నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన 12 మంది భక్తులు, తిరువన్నామలైలో పౌర్ణమి సందర్భంగా జరిగే గిరిప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొనేందుకు తుఫాన్ వాహనంలో శుక్రవారం రాత్రి 10.30 గంటలకు నంద్యాల నుంచి బయలుదేరారు. వారి వాహనం శనివారం తెల్లవారుజామున 4.30 గంటల ప్రాంతంలో పీలేరు-చిత్తూరు జాతీయ రహదారిపై పీలేరు పట్టణ శివారులోని ఎంజెఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల సమీపంలో బ్రేక్ ఫెయిలై రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో నంద్యాల పట్టణంలోని సాయిరాం నగర్‌కు చెందిన చింతల ప్రతాప్‌రెడ్డి(43), ఎన్జీవో కాలనీలో నివాసం ఉంటున్న ట్రాన్స్‌కో ఉద్యోగి వందల నాగన్న యాదవ్ సతీమణి వందల విమల (52), అదే కాలనీకే చెందిన రామ్మోహన్ భార్య నేతి లక్ష్మీదేవి (58), నంద్యాల గాండ్ల కొత్తూరుకు చెందిన శివ స్వామి జీవిత భాగస్వామి గాండ్ల శివమ్మ (44) ఘటనా స్థలంలోనే మృతి చెందారు. అదే వాహనంలో ప్రయాణిస్తున్న మరో 8 మంది గాయపడగా వారిని పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రుల్లో నలుగురిని మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ప్రాంగణం భీతావహంగా మారింది. మృతుల బంధువుల ఆర్తనాదాలతో ఆసుపత్రి మార్మోగింది. పీలేరు జాతీయ రహదారిలో మూడు ప్రమాదాల్లో ఏడుగురు వ్యక్తులు మృతి చెందడంతో స్థానికులకు కూడా ఆసుపత్రికి చేరుకుని గుమిగూడారు.

వందల విమల (ఫైల్)

చింతల ప్రతాప్‌రెడ్డి (ఫైల్)

లక్ష్మీదేవి (ఫైల్)

రెజ్లర్లకు న్యాయం జరిగే వరకూ పోరాటం

- బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ పార్లమెంట్ సభ్యత్వం తొలగించి అరెస్టు చేయాలి - బిజెపికి వ్యతిరేకంగా భారీగా నిరసన ప్రదర్శనలు

ప్రజాశక్తి - ఆత్మకూర్

మహిళా క్రీడాకారులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తాం అని సిపిఎం, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాల నాయకులు పేర్కొన్నారు. మహిళ క్రీడా కారుణులపై లైంగిక వేధింపులు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని కోరుతూ శనివారం నాడు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ముందర నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఏసురత్నం, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి నరసింహ నాయక్‌లు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో క్రీడాకారులు గత రెండు నెలల నుండి ఆందోళన నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వము ఏ మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం దేశానికి ఎన్నో కీర్తి ప్రతిష్టలు తెస్తున్న మహిళా క్రీడాకారులపై ఒక ఎంపీ చేసిన అసభ్య సంఘటన దేశ వ్యాప్తంగా అంతర్జాతీయ క్రీడ కారుల కూడా సంఘీభావం చేస్తున్నారని ఇప్పటికైనా ప్రధాని మోడీ బ్రిజ్‌భూషన్‌ను అరెస్టు చేసి పార్లమెంటు సభ్యత్వం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పి సుధాకర్, మా బాష, ఏ సురేంద్ర, వీరన్న, శివకుమార్,గణపతి, సామెలు, అంబయ్య, వలి, విజయ్, హుస్సేన్ సా,రాజు,తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు:** మహిళా క్రీడాకారులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తాం అని ఐసా జిల్లా కార్యదర్శ యస్. నాగార్జున, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్‌లు అన్నారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లర్ ఫెడరేషన్ అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ ను తక్షణమే అరెస్ట్ చేయాలని శనివారం నాడు నందికొట్కూరు పట్టణం లోని స్థానిక పటేల్ సెంటర్ వద్ద ఎస్ఎఫ్ఐ, ఐసా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్, ఐసా జిల్లా కార్యదర్శి యస్.నాగార్జున మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల సాటిన రెజ్లర్లపై బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని జనవరి నెలలో ఆందోళనలకు దిగితే ప్రభుత్వం స్పందించి కమిటీ వేసి విచారిస్తామని నాలుగు నెలలు పూరైనా ఎటువంటి స్పందన లేకపోవడం దుర్మార్గం అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో నిరసన తెలుపుతున్నా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇంత వరకు స్పందించక పోవడం దేశానికే సిగ్గుచేటని విమర్శించారు. భారత్ మతాకి జై అనే అర్హతని బిజెపి కోల్పోయిందన్నారు. **తరువాయి 6లో..**

కర్నూల్ గుంటూరు రహదారిపై ఆందోళన నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ కార్యకర్తలు

జన్‌భాగిదారిలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జన్ భాగదారి ప్రదర్శన ఎఫ్ఎల్ఎన్ ఎగ్జిబిషన్ ముఖ్య ఉద్దేశం పునాది అక్షరాస్యత నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, జిల్లాలోని అందరు మండల విద్యాధికారులు ప్రతి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు జూన్ 1 నుంచి జూన్ 15 వరకు జరిగే జన్ భాగిదారి కార్యక్రమాలలో పాల్గొని విజయవం తం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి, సమగ్రశిక్ష జిల్లా పథక సమన్వ యకర్త ఎం. అనురాధ శనివారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని ప్రతి ప్రాథమిక పాఠశాల స్థాయిలో కార్య క్రమాలను నిర్వహిం చాలన్నారు. జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా ఫౌండేషన్ లిటరసీ న్యూమెరసి ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు పోటీలు నిర్వహించాలన్నారు. జి-20 ఎడ్యుకేషన్ వర్క్ గ్రూపు (జి - 20 ఎడ్యుకేషన్ డబ్ల్యు.జి) కార్యక్రమంపై విద్యార్థులు తల్లిదండ్రులకు అవగా హన కల్పించాలన్నారు. డిజిటల్ విద్యపై కృత్యాలను నిర్వహించాలని ప్రతి మండలం నుండి బెస్ట్ ఆఫ్ త్రీని ఈనెల 6లోగా పాఠశాల మండల స్థాయి పోటీలు నిర్వహించాలన్నారు.

ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

- ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరిం చాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, తాలూకా అధ్యక్షులు డాక్టర్ ఎంసిహెచ్ బిచ్చయ్యలు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో 80 మంది ఉద్యోగులు కూర్చున్నారు. వీరికి సంఘీభావంగా అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వ్యధలు నానాటికీ అధికమవుతున్నయని, ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇకనైనా తమ సంఘ ఆందోళనలకు స్పందించి, ప్రభుత్వానికి సమర్పించిన 160 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేనియెడల ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మే 22వ తేది నుండి అక్టోబరు 31 వరకు దశల వారి ఆందోళన చేపట్టాలని రాష్ట్ర సంఘం సమావేశంలో తీసుకొన్న తీర్మానం మేరకు సంఘ రాష్ట్ర నాయకత్వం సిఎస్‌కు గత నెల 5వ తేదిన సమ్మె నోటీసు జారీ చేశారని, అందులో భాగంగానే రిలే దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్దరించాలన్నారు. 1993 కంటే ముందుగా నియమకమైన యం.యం.అర్, కంటింజెంట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెండింగ్‌లోని డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. పి.ఆర్.సి.కమిటీ నియామకంతో కాకుండా నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించి జులై ఒకటవ తేదీ నుండి ఆర్థిక ప్రయోజనంతో వేతన సవరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. జి.పి.ఎఫ్. ఏ.పి.జి.యల్. ఐ.లలో దాచుకున్న సొమ్ముకు భద్రత కల్పించాలన్నారు. నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి సాయంత్రం 5.00 గంటలకు నంద్యాల జిల్లా సహా అధ్యక్షులు గిరి శంకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రప్పలు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసులు, బి.సునీల్ కుమార్, మహిళా ఉద్యోగినులు, తాలూకా కార్యదర్శి సి.చంద్ర శేఖర్, తాలూకా ఉపాధ్యక్షులు అబ్దుల్ రహిం, రవి తేజ ఇతర కార్యవర్గ సభ్యులు, యు.టి యఫ్ సహా అధ్యక్షులు కె.సత్య ప్రకాష్, పెన్షనర్స్ సంఘ నాయకులు నాగయ్య, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఉద్యోగులు

మల్లన్నను దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి దంపతులు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు శని వారం నాడు ప్రత్యేకంగా దర్శించుకున్నారు. రెండు రోజుల పర్యటనకై శ్రీశైలం చేరుకున్న ఆయన మొదటి రోజున ఆలయ అభివృద్ధి కార్యక్రమా లను పరిశీలించారు. రెండవ రోజున వీరు స్వామి అమ్మ వాళ్ళ దర్శనార్థమై వీరు దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగా ఇఒ లవన్న ఒకే దేవాలయాల ప్రధాన అర్చకులు వేద పండితులు సంప్రదాయపదంగా స్వాగతం పలికారు. ముందుగా స్వామివారిని అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు.

విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడమే లక్ష్యం

- భారతి విద్యాసంస్థల ఛైర్మన్ వై.నాగేశ్వరావు

ప్రజాశక్తి-నంద్యాల అర్బన్

ప్రతి ఒక్క మధ్యతరగతి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందజేయడమే భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లక్ష్యంమని పాఠశాల ప్రిన్సిపల్ ,భారతి విద్యాసంస్థల ఛైర్మన్ వై.నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్యామ్ నగర్, నంద్యాల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేత గుర్తించిన విద్యాసంస్థ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఆర్‌సి నెంబర్ (811/ ఎ1/ 2023) 2023 - 2024 సంవత్సరానికి అడ్మిషన్లు చేసుకునుటకు ప్రభుత్వం అనుమతించింది. నంద్యాల జిల్లాలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అతి తక్కువ ఫీజుతో బోధిస్తామని మాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది. సొంత భవనము, ఆరోగ్యావంతమైన అన్ని సదుపాయలు కల్గిన విద్యాసంస్థ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని చెప్పడానికి సంతోషిస్తున్నాం. ప్లేక్లాస్ నుంచి 7వ తరగతి వరకు బోధించే క్లాసుకు మంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తల్లితండ్రుల అభిమానంతో, దేవుని ఆశీస్సులతో ఇప్పుడు మన నంద్యాలలో ప్రారంభించామని తెలిపారు.

మృతుడు కుటుంబాన్ని పరామర్శిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

ఉపాధి కూలీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని శివపురం గ్రామంలో ఉపాధి పనులకు వెళ్లి ఎండ వేడిమికి తట్టుకోలేక గుండెపోటుకు గురై మరణించిన పుల్లయ్య గౌడ్ కుటు ంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ప్రభుత్వం అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు. శనివారం మృతుడు పుల్లయ్య గౌడ్ కుటుంబాన్ని వ్యకాసం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల ప్రాణాలకు భద్రత కరువైందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎండ వేడిమి తట్టుకోలేక వడదెబ్బకు గుండెపోటుకు గురై ఉపాధి కూలీలు పిట్టల రాలిపోతున్న ప్రభుత్వానికి గాని ప్రభుత్వ అధికారుల కు గాని పట్టడం లేదని విమర్శించారు. గ్రామాల్లో జరుగుతున్న పని ప్రదేశాలలో నీడ నీళ్ల వసతి ప్రాథమిక చికిత్సకు అవసరమయ్యే మెడికల్ అందుబాటులో ఉంచాలని ఉపాధి చట్టం చెబుతున్న ప్రభుత్వ అధికారులు అమలు చేయడం లేదన్నారు. ఉపాధి కూలీ పుల్లయ్య గౌడ్ మరణించి మూడు రోజులు అయినా ఫీల్డ్ అసిస్టెంట్ తప్ప ఉపాధి హామీ ఉన్నతాధికారులు కనీసం ఆ కుటుంబాన్ని కూడా పరమార్శించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధి కూలీల ప్రాణాలకు భరోసా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు జి దాసు, పి చిన్నచిన్నయ్య, పి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

పోటీలు ప్రారంభిస్తున్న టిడిపి మైనార్టిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్సర్

హోరాహోరీగా ఒంటెద్దు బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలో వెలసిన కట్టమీది దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవాలు అంత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శనివారం గంధం మహోత్సవం ఉత్సవంలా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఒంటెద్దు బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. ఈ పోటీలను టిడిపి రాష్ట్ర మైనార్టిసెల్ ఉపాధ్యక్షులు అన్సర్ బాష, నాయకులు అలంసాగారి మౌలాళి ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ రూ.8వేలు, మూడవ రూ.6వేలు, నాల్గవ రూ.4వేలు, ఐదవ రూ.2వేలు, ఆరవ బహుమతులకు రూ.వెయ్యి చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు చక్రం బీడి షబ్బీర్,చిన్నాన రాముడు,బారిక్ చామల్,పీరమ్మ గారి హుసేన్ వళి,ఆలంసాగారి జమాల్‌బాష,లాల్‌బాష, కొలిమి షరీఫ్, అలంసా గారి హనీఫ్, గఫార్, నాగుర్,ఖలీల్,బషీర్,గట్టాలు హుసేన్ బాష, మగ్బూల్, హుసేన్ సావళి, షబ్బీర్,అస్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

అద్దాలు పంపిణీ చేస్తున్న వైసీపీ యువ నాయకులు

రోటరీ క్లబ్ సేవలో అభినందనీయం

ప్రజాశక్తి - బనగానపల్లె

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని చెంచు తోటలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కంటి అద్దాలను, వికలాంగురాలికి ట్రై సైకిళ్ళ ను కాటసాని ఓబుల్ రెడ్డి పంపిణీ చేశారు. రోటరీ ఐ వైద్యశాలలో కాటసాని ఓబుల్ రెడ్డి కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని ఓబుల్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ గౌరవ అధ్యక్షుడు గాధం శెట్టి వేణుగోపాల్,డాక్టర్ రవి కుమార్, గాధంశెట్టి మోహన్,శ్రీరాములు,బలరాం, బచ్చు రమేష్ ,శ్రీరామ సుబ్రమణ్యం, చక్రపాణి, ఫోటో స్టూడియో మురళి, వెంకట్రామిరెడ్డి,మారుతి రవి కుమార్, ఆర్కే సత్యం,సైకిల్ షాప్ మహబూబ్ వలి,విశ్వనాథం వెంకటేష్,రోటరీ క్లబ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు నిధులు విడుదల

ఆళ్లగడ్డ : మండలంలోని సన్న, చిన్న కారు రైతులకు రైతు భరోసా పథకం 5వ సంవత్సరం మొదటి విడత కింద 10,056 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.5500 చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి 17 న వడగండ్ల వర్షంతో పంటలు నష్టపోయిన మండలంలో 2243 మంది రైతులకు 2,08,68,000 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ అయ్యాయని ఏవో తెలిపారు. అలాగే వైయస్సార్ యంత్ర సేవా పథకంలో భాగంగా ఆళ్లగడ్డ మండలంలో ఏడు రైతు భరోసా కేంద్రాల నందు యంత్ర సేవ పథకాన్ని రైతులు ఉపయోగించుకున్నారన్నారు.. అందులో భాగంగా ఆరు ట్రాక్టర్లు, కొర్రముట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. సబ్సిడీ కింద 33 లక్షల 14 వేల 366 రూపాయలు విడుదల చేయడం జరిగిందన్నారు.

రైల్వే ప్రమాదానికి ప్రధాని బాధ్యత వహించాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు

రైల్వే ప్రమాదానికి ప్రధాని బాధ్యత వహించాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు పేర్కొన్నారు. శనివారం నందికొట్కూరు సిపిఎం కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం సిపిఎం నాయకులు పి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాటా డుతూ ఒడిస్సా రాష్ట్రంలో చోటు చేసుకున్న ఘోర రైలు ప్రమాదంలో 300 మంది మరణించారని, వెయ్యి మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేయడం ముఖ్యంగా రైల్వే రంగాన్ని ప్రైవేటీకరణ చేసి రెండు శాతం ఉద్యోగాలని కుదించడం జరిగిందని, వాటి మూలంగా నేడు ఈ భారీ రైలు ప్రమాదం జరిగిందని వారు తెలియజేశారు. ఈ ప్రమాదానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం బాధ్యత వహించాలని అందుకు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మృతి చెందిన కుటుంబాలకు రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేసియా చెల్లించి, ఇంట్లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలన్నారు. గాయలైన వారికి మెరుగైన వైద్య సౌకర్యం కల్పించి వారు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీనివాసులు, ఓబ్లేస్, బేస్తరాజు, ఆంజనేయులు, రంగమ్మ,జయరాన్ని, రామకృష్ణ, హుస్సేనమ్మ, లింగస్వామి, రమణయ్య, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

జిజిహెచ్‌లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సామూన్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం నంద్యాల పట్టణంలోని సర్వజన వైద్యశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియ తిరిగి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకు న్నారు. మాతా శిశు సంరక్షణ వార్డును పరిశీలించి అక్కడ తల్లి బిడ్డలకు అందుతున్న సేవల గురించి ఆరా తీస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆపరేషన్ థియేటర్‌లో అందుతున్న సేవలగురించి తెలుసుకుంటూ పేషెంట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆర్థో, ఆరోగ్య శ్రీ, జనరల్ వార్డులను తనిఖీ చేస్తూ రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆసుపత్రికి కేటాయించిన సోలార్ సిస్టంను కలెక్టర్ తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. డయోగ్నస్టిక్, ఫార్మసీ కేంద్రాలను పరిశీలిస్తూ అత్యవసరైన మందులను ఏపిఎంఎస్ఐడిసి నుంచి తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమములో సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ వరప్రసాద్, డా. మహబూబ్ బాష, ఆర్ యంఒ హరి, డీఎంహెచ్వో డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా. జఫ్రుల్లా, నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి గ్రేసి తదితరులు పాల్గొన్నారు.

రోగులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయండి

- జగనన్న లేఅవుట్లను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

ప్రజాశక్తి - ఆత్మకూర్ : లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని శ్రీశైలం నియోజవర్గ స్పెషల్ ఆఫీసర్ పరమేశ్వరి లబ్ధిదారులకు సూచించారు. శనివారం నాడు ఆమె తహశీల్దార్ ప్రకాష్ రావు, కమిషనర్ శ్రీనివాస్, హౌసింగ్ డిఇ మాధవరావులతో కలిసి ఆత్మకూరు పట్టణంలోని జగనన్న లేఅవుట్‌లో నిర్మించుకుంటున్న పక్కా గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని, అవసరమైన సహాయ సహకారాలు లబ్ధిదారులకు హౌసింగ్ అధికారులు అందించడం జరుగుతుందని తెలిపారు. వీరు పరిశీలించిన జగనన్న లేఔట్ లో చాలా మంది లబ్ధిదారులు పునాదుల వరకే నిర్మించుకోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించినట్లు లబ్ధిదారులు తెలిపారు. **సంజామల :** హౌసింగ్ డే సందర్భంగా ఆకుమల్ల గ్రామంలోని లేఔట్లను అధికారులు పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీడీవో నాగ కుమార్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ బాలచంద్రుడు, నాయకులు నాగేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** మండలంలోని ఎస్.లింగందిన్నె గ్రామంలో శనివారం హౌసింగ్ డే పురస్కరించుకొని బిసి, ఎస్సీ కాలనీలలోనీ లే అవుట్లను మండల స్థాయి అధికారుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ కమాల్ బాష, ఏపీఓ గణేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వరనాయక్, హౌసింగ్ ఏఈ నరసింహారావు, ఎలక్ట్రికల్ ఏఈ కంబగిరి, వర్క్ ఇన్స్పెక్టర్ హరి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్లను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్

సంజామల : లేఅవుట్లను పరిశీలిస్తున అధికారులు

నేటి నుండి మారెమ్మ గుడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని జోలాపురం గ్రామంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. గ్రామ రైతు సంఘం గ్రామ పెద్దల సహకారంతో పురాతన మారెమ్మ గుడిని తొలగించి నూతనంగా మారెమ్మ గుడి నిర్మించారు. ఈనెల నాలుగవ తేదీ నుండి మారెమ్మ కుంటెమ్మ పోతురాజు విగ్ర ప్రతిష్ట మహోత్సవాలు జరగనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈనెల 4వ తేదీ ఉదయం మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యా వాహచనం, వాస్తు హెూమం పలసహెూమం, జయ్యాది హెూమంలు, పాలాశ హెూమం, జలాది వానం పూజలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు గ్రామోత్సవం, రాత్రి 9 గంటలకు చెక్కభజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 5వ తేదీ సోమవారం 7.55 నిమిషాలకు మారెమ్మ, కుంటెమ్మ, పోతురాజు విగ్రహలను ప్రతిష్ట నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆర్థర్

ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పగిడ్యాల

ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను అందించేందుకు వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని లక్ష్మాపురం సచివాలయం-2 (ప్రాతకోట గ్రామం)లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందించేందుకే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. సీఎం జగనన్న పార్టీలకు, కుల మతాలకు అతీతంగా అర్హులైన వారి అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తు న్నారన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పిల్లలకు పౌష్టికారం ఏ విధంగా ఏయే రోజులు అందజేస్తున్నారని అంగ న్వాడీ టీచర్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. పిల్లల చేత అఆలు ఆయన పలికించారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికారం అందించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. నాణ్యత లోపించకుండా పౌష్టికారాన్ని అందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డి గారి రమాదేవి, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సగినెల రమణ, నాయకులు ఎర్రం వెంకటరెడ్డి, రాజు వైసిపి నాయకులు, మండలంలోని ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డోన్ నూతన ఉప విద్యాశాఖాధికారి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-డోన్

డోన్ డివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా గుంటూరు జిల్లా నుండి బదిలీపై వచ్చిన సుధాకర్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించా రు. అనంతరం యూటీఎఫ్ డోన్ మండలశాఖ కలిసి అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి ప్రభాకర్,యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవా ధ్యక్షులు నర్సింహులు,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం. వెంకటసుబ్బారెడ్డి,పూర్వ జిల్లా గౌర వాధ్యక్షులు ఎన్ఎస్ బాబు, మండల గౌరవా ధ్యక్షులు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి గోపాల్, మండల సీనియర్ నాయకులు బివై సుబ్బా రాయు డు, ఎస్ వి ప్రసాద్ రెడ్డి,వెంకటేశ్వర్ గౌడ్, అబ్దుల్ లతీఫ్,రఘునాయక్, అంజ నప్ప, జి.సుబ్బారాయుడు,మురళీ కృష్ణ పాల్గొన్నారు.

ఉప విద్యాశాఖాధికారి సుధాకర్ రెడ్డిని కలిసిన యూటీఎఫ్ నాయకులు

ఎలక్ట్రికల్ వాహనాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ఈ - వాహనాల వినియోగం పెరగాలి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వాయు కాలుష్య నివారణకు ఎలక్ట్రికల్ వాహనాల వినియోగం పెరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలు ఆవరణలో నెడాక్యాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ వాహనాలను పరిశీలించి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వల్ల వాతావరణంలో కాలుష్యం తగ్గి పర్యావరణ పరిరక్షణతో పాటు తగ్గిపోతున్న ఇంధన వనరులనూ ఆదా చేయవచ్చు న్నారు. నెడాక్యాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలక్రికల్ బైకులు, కార్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెట్రోలు, డీజిల్ నిల్వలు రోజురోజుకు తగ్గిపోతున్నందున ఇప్పటికే 90 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ-బైక్ ల వినియోగం పెరగేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ-బైక్‌ల వల్ల ఆర్థికభారం కూడా తగ్గుతుందన్నారు. పర్యావరణం, పెట్రో లు, డీజిల్ నిల్వలు, ఖర్చు తగ్గుదల వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ-బైక్, ఈ-కార్లను ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో అన్ని పెట్రోలు బంకుల్లో చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు కానున్నట్లు కలెక్టర్ వివరించారు. అనంతరం ఎలక్ట్రికల్ కారును కలెక్టర్ స్వయంగా నడిపి ఉత్సాహపరచడంతో పాటు బైక్ ర్యాలీని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెడ్ క్యాప్ జిల్లా కోఆర్డినేటర్ వేణుగోపాల్, లైజన్ ఆఫీసర్ సుబ్బారెడ్డి,తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న సంస్థ నిర్వాహకులు

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బనగానపల్లె

పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి నందవరం శ్రీ చౌడేశ్వరి మాత భక్త సంఘం, నిత్యాన్నదాన సేవ సంస్థ ప్రసిడెంట్ పి.గోపాల్ రెడ్డి, కార్యదర్శి సన్నల రామేశ్వర రెడ్డిలు రూ 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం నందవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన మంగలి నరసింహులకు సాయం అందజేశారు. ఉపాధ్యాయులు మురళి రెడ్డి, నందన చక్రవర్తి సేవాసమితి సెక్రెటరీ పి.బి. గణేష్ యాదవ్, మంగలి పాపన్న, శిఖామణి,తదితరులు పాల్గొన్నారు.

రెజ్లర్లకు న్యాయం జరిగే వరకూ పోరాటం

5వ పేజీ తరువాయి..

లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ వ్యక్తి ఒక బలమైన బిజెపి నేత కావడం వల్లనే మోడీ ప్రభుత్వం అతడిని కాపాడుతుందని అన్నారు. తక్షణమే బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను పోక్సో చట్టం కింద అరెస్టు చేసి మహిళ క్రీడాకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఇంకా దేశవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసా నాయకులు వర్ధన్, రాజు, రాజేష్ ఎస్ఎఫ్ఐ నాయకులు హరివర్ధన్, శేషాద్రి నాయుడు, వంశీ, నవీన్, వరుణ్, అరిఫ్ తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** తమపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ ను అరెస్టు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె రంగనాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వ్యవసాయ మార్కెట్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయకులు మాట్లాడుతూ మహిళా మల్లయోధులు ఏప్రిల్ 23 నుండి ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర సాగిస్తున్న ఆందోళనను పరిష్క రించకుండా, పోరాడుతున్న వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ,అరెస్టులు చేయడం దారుణం అన్నారు. రెజ్లర్లకు న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు మల్లికా,రంగమ్మ, వెంకట రత్నమ్మ, ఐ ఎఫ్ టి యు నాయకులు మాధులు,రామాంజి,రవి,వీర,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరులో..

డోన్‌లో..

డాక్టర్ మాదన్న జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం

పజాశక్తి - నంద్యాల

నంద్యాల ఐఎంఏ సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి సూరింటెండెంట్‌గా, మత్తుమందు వైద్య నిపుణులుగా విశేష సేవలు అందించి గత సంవత్సరం దివంగతులైన డాక్టర్ పి.సి. మాదన్న జ్ఞాపకార్థం స్టేట్ బ్యాంక్ కాలనీలో ఉన్న ఎమ్.అర్.ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఆస్పత్రి ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ అనిల్,సీనియర్ వైద్యులు డాక్టర్ గేలివి సహదేవుడు, డాక్టర్ మాదన్న సతీమణి డాక్టర్ రాణి ప్రమీల, కుమారులు గుండె జబ్బుల నిపుణులు డాక్టర్ ప్రశాంత్, రేడియాలజీ నిపుణులు డాక్టర్ శ్రీకాంత్, క్యాన్సర్ స్పెషలిస్ట్ సర్జన్ డాక్టర్ హేమంత్ ,వారి కోడల్లైన అయిన కంటి వైద్య నిపుణులు డాక్టర్ శాంతకుమారి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ప్రసన్న, స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ శ్రీ రేఖ తదితరులు డాక్టర్ మాదన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ మాదన్న పేదలకు మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించారని ఆయన జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం వారి కుటుంబ సభ్యులు నిర్వహించడం అభినందనీయం అన్నారు. డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ డాక్టర్ మాదన్న వర్ధంతి రోజున ప్రతి ఏటా ఇదే విధంగా ఉచిత వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, ఇది ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ మౌళి తేజ, డాక్టర్ ఉషారాణి, చెవి ముక్కు గొంతు నిపుణులు డాక్టర్ నిర్మలా రాణి, దంత వైద్యులు డాక్టర్ ప్రశాంత్ ,డాక్టర్ ప్రణతి శిబిరంలో పాల్గొన్నారు. వైద్య శిబిరంలో వివిధ జబ్బులకు సంబంధించి దాదాపు 300 మందికి వైద్య సేవలు అందించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అవసరమైన రక్త పరీక్షలను ఉచితంగా చేశారు.

ప్రతి ఇంటి వద్ద మొక్క నాటాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని అటవీ శాఖ అధికారులు అన్నారు. పర్యావరణ హిత జీవనశైలి మాసోత్సవాలలో భాగంగా శనివారం నాడు నూతల సెక్షన్ స్టాఫ్ ఎఫ్‌బిఓలు నాగేంద్రయ్య, రామకృష్ణ, చెలిమ కూప్ ఫారెస్టర్ రానెమ్మ , ప్రొటెక్షన్ వాచర్ సుధాకర్ లు ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. శక్తి వనరులను, నీటిని పొదుపుగా వాడాలని, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించాలన్నారు.

పుస్తక పఠనంతో క్రమశిక్షణ

ప్రజాశక్తి - పగిడ్యాల

ప్రతిరోజు గ్రంథాలనుకొచ్చే అలవాటు చేసుకోవడం వల్ల క్రమ శిక్షణతో పాటు విజ్ఞానం పెంపొందుతుందని గ్రంథాలయ అధికారిని కే మద్దమ్మ అన్నారు. శనివారం పగిడ్యాల గ్రంథాలయంలో గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని మద్దమ్మ మాట్లాడారు. నిత్యం సెల్ ఫోన్లు చూసే బదులు పుస్తకాలు చదవడంతో విజ్ఞానం పెంపొందుతుందన్నారు. సెల్ ఫోన్లు ఎంత అవసరమో అంతవరకే వినియోగించుకోవాలని అధికంగా వినియోగించడం వలన కూడా అనారోగ్యానికి గురి అవకాశం ఉందన్నారు. కానీ ప్రతిరోజు పుస్తకాలు చదవడం వలన విజ్ఞానం కాక క్రమశిక్షణ సమాజంలో విలువలు పెంపొందుతాయన్నారు. భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు మొదలగున స్వతంత్ర సమరయోధుల త్యాగాలను ఆమె వివరించారు. అనంతరం విద్యార్థులకు ఆటలు పాటలు నిర్వహించారు. చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

మద్దిలేటి స్వామి ఆలయానికి రూ.21.24 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలిసిన వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి శనివారం నాడు రూ.21,24,213 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయన ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ రామచంద్రుడు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు వివిధ సేవల ద్వారా విరాళాలు కళ్యాణకట్ట తల నీలాలు, రూము బాడిగలు వివిధ షాపులు వంటి ద్వారా ఆదాయం చేకూరినట్లు వారు తెలిపారు. శనివారం నాడు స్వామి వారు అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తజనం తో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - రుద్రవరం

నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు రుద్రవరం ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాజినేని సాయి తేజ యాదవ్ ఎంపిక అయ్యారని ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. శనివారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వంలోని మానవ వనరుల శాఖ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పథకాన్ని ప్రారంభించిందన్నారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు ఉపకార వేతనం అందించడంతో పాటు డ్రా పౌట్స్‌ను నివారించి, వారనీ ఉన్నత విద్యను కొనసాగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకం ఉద్దేశం అన్నారు. మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు కేంద్రం 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.12 వేల చొప్పున రూ.48 వేలు ఉపకార వేతనంగా అందజేస్తుందని అన్నారు. 8వ తరగతి విద్యార్థులకి ప్రత్యేకంగా క్లాస్‌లు తీసుకున్న మధు, చవాన్, విజయ లక్ష్మీ లను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయ బృందం సాయి తేజని అభినందించారు.

IN THE COURT OF SENIOR CIVIL JUDGE DHONE
I.P NO 13/2023

Kunduru Jayaramudu, aged about 50 years, S/O Chinna kasanna, Hindu, R/O H.No.2-48, Gutupalli village, Bethamcherla Mandal, Nandyala district. ....PETITIONER

V/S

1.Thammineni Lakshmi Narayana, aged about 52 years S/O Ramaiah, Hindu, lorry driver, R/O NO 1-8 R.S. Rangapuram village, Bethamcherla mandal, Nandyala district.
2.Kondapalli Lakshman, S/O Mohan, Aged about 23 years, Hindu, R/O NO 3-133 Balapalapalli village, Bethamcherla Mandal, Nandyala district.
3.Golla Nadiminti Someswarudu S/O Golla Nadiminti Pedda Pakkiraiah, Hindu, Aged about 25 years, R/O 1-28, Rahimanpuram village, Bethamcherla Mandal, Nandyala district.
4.Arigela Rangaswamy @ Mandula Babu S/O A.Gayyanna Hindu, Aged about 60 years, R/O H.NO 2/25, R.s. Rangapuram village, Bethamcherla Mandal, Nandyala district
5.Ujala Khaja Bee, W/O Ujala jafar, Muslim, Aged about 55 years, R/O 1-15 Gutupalli village, Bethamcherla Mandal, Nandyala district
6.Golla Neelam Adisheshiah, S/O Neelam Pedda Yerukulaiah, Hindu, Aged about 35 years, R/O H.NO 4/82, Gutupalli village, Bethamcherla Mandal, Nandyala district.
---Respondents

నంద్యాల జిల్లా Gutupalli Village, Bethamcherla Mandala ప్రజలకు తెలియజేయడం ఏమనగా పై నెంబరు I.P. నందు Petitioner Kunduru Jayaramudu, S/o. Chinna Kesanna R/o. Gutupalli Village, Bethamcherla (M) అతను తనకు వ్యాపారం నందు నష్టం రావడం వలన తనను దివాలాదారునిగా తీర్మానం చేయమని కోరుతూ పై కోర్టు నందు I.P. Petition వేసినాడు. ఎవరికి అయిన ఆక్షేపణలు ఉన్న యెడల 13/06/2023 వ తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టు నందు హాజరుకావలెయును. అని తెల్పడం అయినది. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

By Court Order
G. Madhusudhana Rao
Advocate for Petitioner
Dhone, Nandyal Dist.Cell : 9441733503